రోడ్డుపై ఏర్పడిన గుంతల పూడ్చివేత

దోమకొండ నుంచి వేల్పుగొండకు వెళ్లే దారిలో గుంతలను పూడ్చిన దృశ్యం

బీబీపేట్(దోమకొండ), మార్చి 6 : దోమకొండ మండల కేంద్రం నుంచి వేల్పుగొండకు వెళ్లే రోడ్డుపై ఏర్పడిన గుంతలను అధికారులు పూడ్చి వేయించారు. 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రమాదకరంగా మారిన రోడ్డు శీర్షికన శనివారం ప్రచురితమైన కథనానికి పంచాయతీ రాజ్ డీఈ స్వామిదాస్ స్పందించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్పించారు. దీంతో గ్రామస్తులు, వాహనదారులు పంచాయతీరాజ్ డీఈకి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

కామారెడ్డి, మార్చి 6 : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 38 సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు. సెకండ్ లాంగ్వేజ్ పేపర్2కు మొత్తం జనరల్ 7,278 మంది విద్యార్థులకుగాను 7,137 మంది హాజరుకాగా 141 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ 671 మందికిగాను 652 మంది విద్యార్థులు హాజరుకాగా 19 మంది గైర్హాజరయ్యారని ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

బాన్సువాడ రూరల్, మార్చి 6 : బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఠాగూర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల గురించి ప్రిన్సిపాల్ మైశయ్యను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

వైద్య చికిత్స కోసం దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి వైద్యులకు సూచించారు. బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలోని పల్లె దవాఖానను ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఆమె వెంట ఎంపీడీవో బషీరొద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రశాంతి, సృజన్‌రెడ్డి ఉన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

భిక్కనూరు, మార్చి 6 : మతిస్థిమితం సరిగా లేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన సైదగారి శ్రావణ్(23) కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేక, మద్యానికి బానిసై పలు మార్లు ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించాడు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులు నిద్ర లేచి చూసేసరికి ఇంటి ఎదుట ఉన్న కొట్టంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దర్జాగా మొరం దందా

- వాల్టా చట్టానికి తూట్లు
- శ్రీరాములోరి కుంటలో మొరం అక్రమ తవ్వకాలు
- చోద్యం చూస్తున్న ఆయా శాఖల అధికారులు
- ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్న అక్రమార్కులు
- చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

శ్రీరాములోరి కుంటలో జేసీబీతో ట్రాక్టర్లలో నింపుతున్న మొరం

బాన్సువాడ, మార్చి 6 : మొరం అక్రమ రవాణాకు అడ్డూఅదుపులేకుండా పోతున్నది. మొరం దందాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా మార్పురావడంలేదు. అధికార పార్టీ నాయకులు, అధికారుల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో మొరం అక్రమ దందా దర్జాగా సాగుతున్నది. మండల కేంద్రంలోని శ్రీరాములోరి కుంటలో అక్రమంగా మొరం తొడేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. జేసీబీలతో ఎలాంటి అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా మొరంను దర్జాగా రవాణా చేస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మొరంను అక్రమంగా తరలిస్తున్నా రెవెన్యూ, నీటిపారుదల శాఖ, మైనింగ్ అధికారులు స్పందించకపోవడం.. పలు అనుమానాలకు తావిస్తున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బుధవారం మెయిన్ రోడ్డు వెంబడి అక్రమంగా ట్రాక్టర్లలో మొరం తరలిస్తుంటే అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్కార్ సొమ్ముకు గండి కొడుతున్నారని అంటున్నారు. కుంటలో నుంచి దర్జాగా మొరం రవాణాకు పాల్పడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు

బాన్సువాడ డివిజన్‌లోని పెద్ద కొడప్‌గల్ మండలం శ్రీరాములోరి కుంటలో మొరం దందా సాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిత్యం అక్రమంగా మొరం దందాసాగిస్తున్నా.. అటు వైపు సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో అక్రమార్కులు, బడానాయకులు, అధికారులు కుమ్మక్కై అక్రమ మొరం దందాకు సహకరిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు అక్రమ మొరం దందా జరుగుతున్న శ్రీరాములోరి కుంటలో మొరం తవ్వుతున్న జేసీబీ, ట్రాక్టర్ల ఫొటోలు తీసేందుకు వెళ్లిన నమస్తే తెలంగాణ విలేకరిపై దాడులకుపాల్పడిన సంఘటన నెలకొన్నది. 'నమస్తే తెలంగాణ' దినపత్రిక అక్రమాలను వెలుగులోకి తెచ్చి నిగ్గు తేల్చే క్రమంలో దుండగులు మనసులో పెట్టుకొని ఇలా వ్యవహరిస్తున్నారని, దుండగుల వెనుక ఎవరో ఉండి నడిపిస్తున్నారని, అక్రమార్కులకు ప్రోత్సహిస్తున్నారని ప్రజలు బాహటంగా చెప్పుకుంటున్నారు. వెంటనే రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, భూగర్భ గనుల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని.. సదరు మండల కేంద్రానికి అక్రమంగా మొరం రవాణా చేస్తున్న తోడేళ్ల, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నమస్తే తెలంగాణ విలేకరిపై దాడులకు పాల్పడిన దుండగులను వెంటనే శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంత అక్రమంగా మొరం రవాణా జరిగినా అధికారులు పట్టించుకోకపోతే జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తున్నది.

ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు

పెద్దకొడప్‌గల్ మండలకేంద్రంలో అక్రమంగా మొరం రవాణా జరుగుతున్నదని ఎలాంటి సమాచారం లేదు. మేము మొరం రవాణా కోసం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. ఒకవేళ మొరం రవాణా జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటాం. అక్రమంగా మొరం రవాణా చేసే వారు ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటాం.

- దశరథం, తహసీల్దార్, పెద్ద కొడప్‌గల్

చర్యలు తీసుకోవాలని సూచించాం

శ్రీరాములోరి కుంటలో మొరం తవ్వితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. గతంలోనే మేము ఇరిగేషన్ శాఖ నుంచి పోలీసులకు ఫిర్యాదు చేశాం. అక్రమంగా మొరం రవాణా తరలిస్తే పట్టుకొని చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించాం. ఎక్కడైనా అక్రమంగా మట్టి, మొరం రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం.

- సుకుమార్, ఇరిగేషన్ ఏఈ, పెద్దకొడప్‌గల్

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మాచారెడ్డి, మార్చి 6 : పాల్వంచ మండలంలోని ఆరెపల్లి గ్రామశివారు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామని, ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

బాన్సువాడ, మార్చి 6 : నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని బాన్సువాడ పట్టణ సీఐ అశోక్ అన్నారు. పట్టణంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కలిసి గురువారం కవాతు నిర్వహించారు. పోలీస్ శాఖ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు పట్టణంలో కవాతు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ఎస్సైలు అశోక్, మోహన్‌తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

బీబీపేట్, మార్చి 6 : పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఎంపీవో అబ్బాగౌడ్ అన్నారు. బీబీపేటలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ఆయన గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, మార్చి 6 : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధూశర్మ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికే పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై అధికారులు మరింత దృష్టి సారించాలని సూచించారు. సైబర్ క్రైంపై అవగాహన కల్పించాలని చెప్పారు. పోక్సో గ్రేవ్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. కొత్త కేసులతోపాటు పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలని సూచిస్తూ పలు అంశాలపై చర్చించారు. అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ చైతన్యారెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నరసింహారెడ్డి, డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సైలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి ప్రశంస పత్రం అందజేత

మాచారెడ్డి, మార్చి 6 : మాచారెడ్డి ఎస్సై అనిల్ కు జిల్లా ఎస్పీ సింధూశర్మ గురువారం ప్రశంసాపత్రం అందజేసింది.మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాల పై అవగాహన,సైబర్ నేరాలు తదితర అంశాలపై మండల ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తు లా అండ్ ఆర్డర్ ను సమర్థవంగా నిర్వహిస్తున్నందుకు గాను ఎస్పీ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నట్లు ఎస్సై అనిల్ వివరించారు.

సంక్షిప్తంగా..

- **విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు** - కామారెడ్డి, మార్చి 6 : జిల్లా కేంద్రంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డెంటిస్ట్ డే సందర్భంగా ఓరియంటల్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం దంత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. దంత వైద్యులు అభిషేక్‌రెడ్డి, కవిత, సాజిద్, సారా, క్రాంతి, నాగరాజ్, శ్రావణ్, రాకేశ్, ప్రవీణ్‌కుమార్, మౌనిక, ప్రధానోపాధ్యాయుడు మురళీరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజారాం దుబ్బ ప్రాథమిక పాఠశాలలో..

బాన్సువాడ రూరల్, మార్చి 6 : డెంటిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రాజారాం దుబ్బ ప్రాథమిక పాఠశాలలో దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి మందులు, టూత్‌పేస్టులు, బ్రష్‌లను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు లచ్చీరాం, దంతవైద్యులు స్వాతి, జీవ న్, అనిల్‌రెడ్డి, సుహాసిని, సందీప్, అధ్యాపకులు రమేశ్‌గౌడ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- **రైతులకు అవగాహన** - బీబీపేట్, మార్చి 6 : మండల కేంద్రంలో విద్యుత్‌శాఖ అధికారులు రైతులకు విద్యుత్‌పై గురువారం అవగాహన కల్పించారు. ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డీఈ టెక్నికల్ ప్రభాకర్, ఏడీ సుదర్శన్‌రెడ్డి, ఏఈ విజయ్‌భాస్కర్, విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.
- **రేపు లోక్ అదాలత్** - కామారెడ్డి, మార్చి 6 : జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన జిల్లా కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు రాజీ పడదగిన కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. రాజీ మార్గమే రాజా మార్గం, సైబర్ క్రైం బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.
- **సైబర్ క్రైంపై అవగాహన** - కామారెడ్డి, మార్చి 6 : జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ గ్రౌండ్‌లో వాహనాల సంతలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు షీటీం, సైబర్ నేరాలపై గురువారం అవగాహన కల్పించారు. సైబర్ క్రైంపై 1930, 108, 100, 181 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసు కళాబృందంలు సభ్యులు పాల్గొన్నారు.
- **ఇద్దరి అదృశ్యం** - బీబీపేట్, మార్చి 6 : మండలంలోని జనగామ గ్రామానికి చెందిన సాయిలు(45) అదృశ్యమైనట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. గురువారం భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఎస్సై పేర్కొన్నారు. దోమకొండ మండలంలోని చింతామాన్‌పల్లి గ్రామానికి చెందిన కొండ రమేశ్(35) అదృశ్యమైనట్లు ఎస్సై స్రవంతి తెలిపారు. సోమవారం కామారెడ్డి ఆర్డీవో ఆఫీస్‌కు వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతడి కోసం గాలించినా ఆచూకీ లభించకపోవడంతో అతని తమ్ముడు కొండ రాజు గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృ శ్యం కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఎస్సై పేర్కొన్నారు.

తాండూర్ శివారులోని అడవికి నిప్పు

అడవిలో నిప్పు అంటుకోవడంతో రేగుతున్న మంటలు

నాగిరెడ్డిపేట,మార్చి 6: మండలంలోని తాండూర్ శివారులోని అటవీ ప్రాంతంలో గురువారం రాత్రి మంటలు అంటుకొని వ్యాపించాయి. పెద్ద స్థాయిలో మంటలు వ్యాపించాయి. రెండు నెలల్లో నాలుగోసారి అడవికి నిప్పు అంటుకున్నదని, మేకలకాపర్లు, అటవీ ప్రాంతానికి వెళ్లిన వారు నిప్పుని పడవేయడంతోనే మంటలు వ్యాపించాయని స్థానికులు చెబుతున్నారు. మంటలను ఆర్పేందుకు స్థానికులు కృషి చేశారు.

విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్ల అందజేత

పిట్లంలో విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పెద్ద కొడప్‌గల్ (పిట్లం), మార్చి 6 : పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన 51 మంది విద్యార్థినులకు గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ కిషన్ మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కాశిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రం

ప్రశంసాపత్రం అందుకుంటున్న నదీమ్

బిచ్కుంద, మార్చి 6: విధినిర్వహలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ సింధూశర్మ గురువారం జిల్లా పోలీస్ ప్రధానకార్యాలయం లో ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశా రు. బిచ్కుంద పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నదీమ్ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సీఐ నరేశ్, ఎస్సై మోహన్‌రెడ్డి అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE SURNAME

★Monm Sudharshan (old name) HNO:1-9,Sikindrapur,mdl,bheemgal, dist,Nizamabad, Telangana. Have Change my surnames **Mondi Sudharshan s/o Gangaram** (New name)

NTZ- 338485

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.

ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇందిరమ్మ ఇల్లు పనులు ప్రారంభం

నిజాంసాగర్, మార్చి 6 : మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సుల్తాన్‌నగర్ గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి మార్కౌట్ చేసి, పునాది తీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం పరిశీలన

లింగంపేట, మార్చి 6: లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ రాజానరేందర్‌గౌడ్ గురువారం సందర్శించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ చీఫ్ సూపరింటెండెంట్ దుర్గయ్యకు సూచించారు.

అధికారులు లేరు.. అభివృద్ధి ఎలా..?

• తలపట్టుకుంటున్న ఇన్‌చార్జి ఎంపీడీవో.. • ముందుకు సాగని పనులు

నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం

నాగిరెడ్డిపేట, మార్చి 6: మండల పరిషత్ అంటేనే..అభివృద్ధి పనులకు కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకుంటారు. ఆ కార్యాలయానికి ఏడాదిగా అధికారులు లేక కార్యాలయం ఢీలా పడిపోయింది. ఒక పక్క కాంగ్రెస్ పాలనలో ఏడాదిగా నిధుల లేమితో కొట్టు మిట్టాడుతున్న కార్యాలయం.. అధికారుల కొరతతో పనులు ముందుకు సాగడం లేదు. ఎంపీడీవో పోస్టు సైతం ఖాళీగా ఉండడంతో ఎంపీవో ప్రభాకర్ ఏడాదిగా ఇన్‌చార్జి బాధ్యతలు చేపడుతూ..అన్ని పనులకు ఒకే ఒక్కడుగా మారడంతో..పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన చెందుతున్నారు. మండలంలో పని చేసిన ఎంపీడీవో పర్బన్న, ఎంపీవో శ్రీనివాస్ గత ఏడాది ఉద్యోగ విరమణ చేశారు. ఎంపీవో స్థానంలో లింగంపేట ఎంపీవోగా పని చేసిన ప్రభాకర్ బదిలీపై వచ్చారు. ఎంపీడీవో పోస్టు ఖాళీగా ఉండడంతో..ఎంపీవోకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏడాదిగా ఎంపీడీవో పోస్టు ఖాళీగా ఉంది. సూపరింటెండెంట్‌గా పని చేసిన వినోద్‌ను బదిలీపై నిజామాబాద్ జిల్లాకు పంపించారు. దీంతో కార్యాలయంలో కళ లేకుండా పోయింది. కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు సైతం ఖాళీగా ఉండడంతో.. పనులు ముందుకు సాగడం లేదని కార్యాలయ సిబ్బంది పేర్కొంటున్నారు. దీనికి తోడు మండల కేంద్రం గోపాల్‌పేట, తాండూర్, చిన్న ఆత్మకూర్, కన్నారెడ్డి, మాటూర్, పల్లె బొగుడ తండా, ఆత్మకూర్ గ్రామాలకు కార్యదర్శులు లేక ఉన్న సిబ్బందినే ఇన్‌చార్జిలుగా నియమించి నెట్టుకు వస్తున్నారు. దీంతో ఎన్నికల పనులు, సర్వేల సమయంలో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ స్పందించి నాగిరెడ్డిపేట మండల పరిషత్ అధికారితో పాటు సిబ్బందిని నియమంచి ఇబ్బందులను తొలగించాలని సిబ్బంది, మండల ప్రజలు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మహిళ నిరసన

- అధికారులు పట్టించుకుంటలేరు - ప్రధాన రహదారిపై నిలబడి దివ్యాంగ మహిళ ఆవేదన

ఎల్లారెడ్డి తహసీల్ ఎదురుగా రహదారిపై వినతిపత్రం నిరసన తెలుపుతున్న మహిళ

ఎల్లారెడ్డిరూరల్, మార్చి 6: తన ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదని, తనను అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదుకొని తనకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని ఓ మహిళ ప్రధాన రహదారిపై చాలాసేపు నిరసన వ్యక్తం చేసింది. గురువారం ఎల్లారెడ్డి తహసీల్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై పట్టణానికి చెందిన బర్ల నర్సవ్వ నిలబడి నిరసన వ్యక్తం చేసింది. తాను కడుపేద, దివ్యాంగురాలినని అయినా తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదన్నారు. ఉండడానికి ఇల్లు లేక కిరాయికి ఉంటున్నానని, కిరాయి కట్టడానికి కూడా తన ఆర్థికపరిస్థితి సహకరించడం లేదన్నారు. తహసీల్దార్‌కు ఎన్నో సార్లు వినతి పత్రం ఇచ్చానని, రేపు, మాపు అంటూ తనను తిప్పుతున్నారన్నారు. కాలు మంచిగా లేకపోవడం వల్ల తాను పనికి వెళ్లలేకపోతున్నానని, ఇంటి కిరాయి, ఖర్చులు తనకు ఎంతో భారంగా మారుతున్నాయన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తన పరిస్థితిని గమనించి ఇందిరమ్మ ఇలుల ఇప్పించాలని ఆమె కోరారు.

పాఠశాలల్లో విజయస్ఫూర్తి

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

లింగంపేట, మార్చి 6: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం విజయస్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో షౌకత్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు శోభారాణి, సిద్దిఖీ, హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు కృష్ణాకర్, రజనీకాంత్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, రాజారాం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ శిబిరం

ఎల్లారెడ్డిరూరల్, మార్చి 6: ఎల్లారెడ్డి పట్టణంలోని భవిత భవనంలో దివ్యాంగ చిన్నారులకు గురువారం ఫిజియోథెరపీ శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు ఐఈఆర్పీ వెంకటేశం అన్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన ఎనిమిది మంది చిన్నారులకు ఫిజియోథెరపిస్ట్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో వ్యాయామ వైద్యం అందజేశారు.



ఎల్లారెడ్డి భవిత భవనంలో చిన్నారులకు ఫిజియోథెరపీ చేస్తున్న డాక్టర్

పనిదినాల కోటా పూర్తి చేయాలి

సఫల్‌పూర్ ఫిష్‌పాండ్ వద్ద పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఎల్లారెడ్డిరూరల్, మార్చి 6: ఉపాధిహామీ కూలీలు తమ పనిదినాల కోటాను పూర్తిచేసుకోవాలని ఎంపీడీవో ప్రకాశ్ సూచించారు. గురువారం మండలంలోని సఫల్‌పూర్ గ్రామంలో జరుగుతున్న ఫిష్‌పాండ్ పనులను గురువారం ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు. మార్చి 31 నాటికి ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున కూలీలందరూ తమ వందరోజుల పనిదినాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసి అవగాహన కల్పించారు. ఆయనతో పాటు ఏపీవో వినోద్, గ్రామ కార్యదర్శి సునంద, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు తదితరులున్నారు.

ప్రతి కూలీకి పని కల్పిస్తాం..



నల్లమడుగు గ్రామంలో కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

లింగంపేట, మార్చి 6: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలోని ప్రతి కూలీకి పని కల్పిస్తామని ఎంపీడీవో నరేశ్ అన్నారు. మండలంలోని నల్లమడుగు గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కూలీలకు గ్రామాల్లోనే పనులు కల్పిస్తామని, వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పనులకు సంబంధించి కొలతలు సక్రమంగా సేకరించాలని సాంకేతిక సహాయకులకు సూచించారు.

ఉపాధి పనులను తనిఖీ ..

నాగిరెడ్డిపేట, మార్చి 6: మండలంలోని రాఘవపల్లి, కన్నారెడ్డి, బెజ్గాం చెరువుతండాల్లో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం ఎంపీడీవో ప్రభాకర్ తనిఖీ చేశారు. మస్టర్ల ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పను లు చేపట్టాలని సూచించారు. వేసవితాపం ఎక్కువగా ఉన్నందున ఉద యం పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. కన్నారెడ్డి, బెజ్గాం చెరువుతండాలో ఫార్మేషన్ రోడ్డు పనులు కొనసాగుతుండగా..రాఘవపల్లిలో ల్యాండ్ డెవలప్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

కోతుల దాడిలో అటెండర్‌కు గాయాలు

సంగయ్యకు కోతుల దాడిలో అయిన గాయం

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 6: కోతుల దాడిలో పాఠశాల అటెండర్‌కు గాయాలైన ఘటన ఎల్లారెడ్డి పట్టణంలో గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సోమార్‌పేట్‌బేస్‌లో ఉన్న జడ్పీహెచ్ఎస్ (బాలుర)లో అటెండర్‌గా పనిచేస్తున్న సంగయ్యపై అకస్మాతుగా ఆవరణలో ఉన్న కోతులు దాడిచేసి గాయాలు చేశాయి. దీంతో విద్యార్థులు భయభ్రాంతులకు లోనయ్యారు. పట్టణంలో విపరీతంగా పెరిగిపోయిన కోతుల బెడ ద నుంచి రక్షించాలని, విద్యార్థులను పాఠశాలకు పంపాలంటే భయంగా ఉన్నదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామ సింహాల స్వైర విహారం

కుక్కల దాడిలో వ్యక్తి కాలికి గాయం

పెద్ద కొడప్‌గల్, మార్చి 6 : వీధులు, రోడ్లపై కుక్కలు గుంపులుగా తిరుగుతూ పాదచారులు, ద్విచక్రవాహనదారులపై దాడి చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. మండలంలో కుక్కల బెడద సమస్యగా మారింది. మండల కేంద్రంలోని ప్లాట్ల కాలనీలో గురువారం కొందరు వ్యక్తులపై దాడి చేశాయి. గల్లీలో వీధి కుక్కలు ఉన్న ప్రాంతాల పైపుగా వెళ్లాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడులకు పాల్పడుతున్నాయి. కుక్కలను చూస్తేనే ఎక్కడ తమపై దాడి చేస్తాయోనని భయపడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గొడవల్లో స్పృహతప్పి ఒకరి మృతి

మాగి రాములు (ఫైల్)

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 6: బంధువుల వివాహానికి వెళ్లిన వ్యక్తి అక్కడ జరిగిన గొడవతో ప్రాణం కోల్పోయిన ఘటన ఎల్లారెడ్డిలో గురువారం జరిగింది. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మాగి రాములు (45) తన బంధువుల ఇంట్లో జరుగుతున్న వివాహానికి బుధవారం మహ్మద్‌నగర్ మండల పరిధిలోని గాలిపూర్ గ్రామానికి వెళ్లాడు. వేడుకల్లో భాగంగా రాములు మద్యం తాగాడు. అనంతరం అక్కడ గొడవ జరిగింది. గొడవ పెద్దది కావడం... రాములు స్పృహ కోల్పోవడంతో ఆయన భార్య తులసమ్మ బుధవారం అర్ధరాత్రి ఎల్లారెడ్డి దవాఖానకు తీసుకెళ్లగా గురువారం ఉదయం రాములు మృతిచెందాడు. తులసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు.

విద్యార్థుల స్వయంపాలన

స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

లింగంపేట, మార్చి 6: మండలంలోని గాంధీనగర్ ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థుల స్వయం పాలన నిర్వహించినట్లు హెచ్‌ఎం పద్మరాణి తెలిపారు.